# సేంద్రీయ వ్యవసాయం కోసం... రైతులు రక్షించుకోవాల్సిన మొక్కలు

## జిల్లేడు

జిల్లేడు మొక్క లాటిన్ నామము కేలోట్రాపిస్ జైగాన్షియా. ఇది ఆస్కిపియడేసే కుటుంబానికి చెందిన బహువార్షిక మొక్క. మొక్క సుమారు 2-4 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఆకులు తుంపితే పాలు వస్తాయి. పత్రాలు కణువుకు రెండు చొప్పున ఉంటాయి. ఆకులు దళసరిగా ఉండి తెల్లని నూగుతో బాగా కప్పబడి ఉంటాయి. ఆకులు అండాకారంలో ఉంటాయి. పత్రాలకు కాడలు ఉండవు. పువ్వులు కొమ్మల చివర గుత్తులుగా ఏర్పడతాయి. పువ్వులు తెల్లగాగానీ లేదా ఊదా రంగులోగానీ ఉంటాయి. ఫలాలు విడివిడిగాగానీ జంటలుగానీ ఏర్పడతాయి. విత్తనాలకు మెత్తని దూది ఉంటుంది. ఫలాలు ఒకే వైపు నిలువునా బ్రద్దలయి, విత్తనాలు గాలితోపాటు నెమ్మదిగా ఫలాల నుండి బయటపడతాయి. పుష్పాలు మరియు ఫలాలు సంవత్సరం పొడవునా ఏర్పడతాయి. జిల్లేడు మొక్కలు ఆంధ్రప్రదేశ్ అంతటా పొలాలలోనూ, బీడు భూములలోనూ, రోడ్ల వెంబడి కలుపు మొక్కగా పెరుగుతాయి. ఈ మొక్క పత్రాలు, పుష్పాలు, వేరు, పాలను ఆయుర్వేద మందుల తయారీలో ఉపయోగిస్తారు. ఈ మొక్కలో "కేల్ట్రాపిన్", "జైగాంటియల్" వంటి అనేక ఆల్కలాయిడ్‌లు, ఇతర రసాయన పదార్థాలున్నాయి.

## వ్యవసాయంలో జిల్లేడు ఉపయోగాలు :

### ఎరువుగా :

పచ్చి రొట్ట పైర్లు పెంచడానికి రైతులకు వీలు లేనప్పుడు లేదా ప్రధాన పంటలు వేయడానికి మధ్య వ్యవధి తక్కువగా వున్నపుడు పచ్చి ఆకు ఎరువు (గ్రీన్ లీఫ్ మెన్యూరింగ్)గా ఉపయోగించుకోవచ్చు. ఈ విధానంలో జిల్లేడు ఆకులను, చిన్న చిన్న లేత కొమ్మలను పచ్చి ఆకు ఎరువుగా వినియోగించుకోవచ్చు. ఒక ఎకరా పొలంకు సుమారు 100 కిలోల జిల్లేడు రొట్ట అవసరం అవుతుంది. కానుగ, గ్లైరిసీడియా, తంగేడు, వేపవంటి మొక్కలవ చ్చిఆ కులతోక లిపిజి ల్లేడునువ రువుగాఉ పయోగించుకోవచ్చు. పచ్చి ఆకులను భూమిపై సమంగా వేసి, నేలలో కలియదున్ని ఎరువుగా ఉపయోగించుకోవాలి. నేలలో కలియదున్నిన తర్వాత ఆకులు మురగడానికి తగినంత తేమ నేలలో వుండాలి. పచ్చి ఆకు ఎరువువల్ల నేలకు మంచి సేంద్రీయ పదార్థం లభిస్తుంది. నత్రజని కూడా పంటలకు అందుతుంది. జిల్లేడు ఆకులలో 2 శాతం నత్రజని, 0.5 శాతం భాస్వరం మరియు 0.3 శాతం పొటాష్ ఉంటాయి. పచ్చిరొట్ట వేసిన పొలాల్లో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయి.

పశువుల ఎరువు తగినంత లభ్యంకాని ప్రస్తుత సమయంలో పచ్చి ఆకు ఎరువులు ఉపయోగించి రైతులు నేలకు సేంద్రీయ పదార్థాన్ని, తక్కువ ఖర్చుతో అందించవచ్చు.

## సస్యరక్షణలో :

### ఎ) ఎర్ర గొంగళి పురుగు నివారణ :

ఎర్ర గొంగళి పురుగు తేలిక నేలలో (ఎర్ర నేలలు) ఖరీఫ్ వేరుశనగ పైరుకు ఎక్కువ నష్టం కలిగిస్తుంది. జూన్-జులై మాసాలలో వర్షం పడిన రెండు మూడు రోజులలో భూమిలో నిద్రావస్థలో ఉన్న ప్యూపాల నుండి రెక్కల పురుగులు భూమిపైకి వచ్చి పంటపై గుడ్లను పెడతాయి. గుడ్ల నుంచి వచ్చిన గొంగళి పురుగులు ఆకులను, లేత కొమ్మలను తినేసి పంటకు విపరీతమైన నష్టాన్ని కలిగిస్తాయి. దాని నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి. పొలంలో గట్లపై రైతులు సామూహిక మంటలు వేసి ఎర్రగొంగళి రెక్కల పురుగులను నివారించాలి. గొంగళి పురుగులను నివారించుటకు పొలం చుట్టూ లోతైన మడక చాలును ఏర్పాటు చేసి, అందులో " జిల్లేడు" ఆకులను పరచి, వాటికి ఆశించిన పురుగులను చంపివేయాలి. ఎర్రగొంగళి పురుగులకు "ఎరపంటగా" జిల్లేడు పనికి వస్తుంది.

### బి) చెదల నివారణ :

వర్షాభావవ రిస్థితులలోనూ,వ ఖ్యంగాఎ ండాకలంలోచె దలుచీ నీ,ని మ్మ, జామ, ఉసిరి, మామిడి చెట్ల మొదళ్ళపై ఎక్కువగా ఆశిస్తాయి. ఇవి చెట్ల బెరడును గోకి తింటాయి. వీటిని సకాలంలో నివారించకపోతే చెట్లు క్రమేణా ఎండిపోతాయి. చెట్లకు చెదలు పట్టినట్లుగా గమనించగానే, ఆ మట్టినంతా ఒక బ్రష్‌ను ఉపయోగించి పూర్తిగా దులిపేయాలి. చెట్ల మొదలు చుట్టూ జిల్లేడు ఆకులు పరచి, మట్టిలో బాగా కలసిపోయేటట్లుగా తిరగ త్రవ్వాలి. ఒక సంవత్సర కాలంలో కనీసం 3-4 సార్లు ఈ విధంగా చేయవలసి ఉంటుంది. చెట్టు వయస్సునుబట్టి చెట్టుకు 2-5 కిలోల జిల్లేడు ఆకు అవసరం.

చెఱకు పంటలో చెద పురుగులు తేలిక నేలలలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి చెఱకు మొక్కల వ్రేళ్ళను తినేయడం వలన మొక్కలు చనిపోతాయి. మొక్కల బెరడును, లోపలి దవ్వను తినేయడంవల్ల, మొక్కల లోపల ఎర్రని మట్టి చేరి, క్రమేణా మొక్కలు ఎండిపోయి చనిపోతాయి. చెద పురుగుల సమస్య ఎక్కువగా ఎండాకాలంలో కనిపిస్తుంది.

చెద పురుగును నివారించడానికి ఎకరానికి 100 కిలోల జిల్లేడు ఆకులు, లేత కొమ్మలను నేలపై సమంగా వేసి బాగా కలియదున్నాలి. ఈ పచ్చి ఆకు ఎరువు నేలలో కలియదున్నిన తరువాత మురగడానికి తగినంత నీటి వసతి వుండాలి. జిల్లేడు ఆకులు భూమిలో బాగా క్రుళ్ళి చెదల నివారణలో కొంత వరకు ఉపయోగపడుతాయి. చెఱకు పంటలో కలుపు తీసేసిన తర్వాత, పొలంలో జిల్లేడు ఆకులు వేసి, నీరు కట్టాలి. జిల్లేడు ఆకులు క్రమంగా క్రుళ్ళి చెదలను నివారిస్తాయి.

చెదలు సమస్యగా ఉన్న ఏ పంటలోనైనా ఈ పద్ధతిని ఉపయోగించి మంచి ఫలితాలు సాధించవచ్చు.

### సి) వివిధ ఆకుల ద్రావణం (కీటక నాశని) తయారీ :

వివిధ ఆకుల ద్రావణాన్ని ఉపయోగించి పంటలపై వచ్చే పురుగులను సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ ద్రావణం తయారీలో జిల్లేడు ఆకులు ప్రముఖ పాత్ర వహిస్తాయి.

## తయారు చేసే పద్ధతి :

### కావలసిన పదార్థాలు :

**పశువులు మరియు గొర్రెలు తినని ఆకులు :** వావిలి, అడ్డపార ఆకులు-3 కిలోలు.

(మిగతా 3వ పేజీలో)

ప్రచురణ: డైరెక్టరు - ఆర్.డి.టి. ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, బెంగుళూరు హైవే, అనంతపురం - 515 002.
☎ (08554) - 244222 / 246884, ఫ్యాక్స్ : (08554) - 244990, E-mail : actionf@sancharnet.in
actionf_atp@dataone.in